నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 16 మార్చి 2025 | పేజీలు 8

# వెంటిలేటర్‌పై కూటమి ప్రభుత్వం

- అగ్రిగోల్డ్ భూములను పరిశీలించిన కాకాణి
- అక్రమంగా వృక్ష సంపదను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి
- తహసీల్దారుకు వినతి పత్రం

వివరాలు 02లో





## సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటా

- ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర
- బీదాకు పలువురు ఘన సన్మానం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

రెండో సారి శాసనమండలిలో చోటు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌బాబులకు ఎప్పటికి రుణపడి ఉంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన పలుగురు టీడీపీ నేతలు, కార్యకర్తలు బీద రవిచంద్రను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన

-మిగతా 2లో

- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కలెక్టర్ పిలుపు
- ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు : కమిషనర్ సూర్యతేజ
- తడికలబజారులో ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన
- ప్రజలకు క్లాత్ బ్యాగులు పంపిణీ చేసిన కలెక్టర్, కమిషనర్



## ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే.. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాకారం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని తడికల బజార్ సెంటర్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడో శనివారం ఒక్కొక్క లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించినట్లు కలెక్టరు చెప్పారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సులభంగా ఉంటుందని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడుతున్నారని, ఇది ఆరోగ్యానికి, పర్యావరణానికి పెద్దప్రమాదంగా మారుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో సుమారు 10 వేల ఇంకుడు గుంతలు నిర్మించినట్లు చెప్పారు. జిల్లాలో రోడ్ల నిర్మాణంలో కూడా ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ వినియోగించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 25లక్షలమంది ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషి చేస్తేనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరు లక్ష్యం నెరవేరుతుందన్నారు. అన్ని వార్డుల్లో 50 నుంచి 100 మంది ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కేవలం ప్రతి నెల మూడో శనివారమే కాకుండా ప్రతిరోజూ కూడా పరిశుభ్రత పాటిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని క్రమక్రమంగా

-మిగతా 2లో

## ప్లాస్టిక్ రహిత బుచ్చిరెడ్డిపాళెం సాధనకు కృషి చేద్దాం

- ప్లాస్టిక్ వాడకం ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధికి ఆహ్వానం
- పారిశుద్యం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- పరిసరాల పరిశుభ్రతకు సహకరించండి
- ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందని ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌ను పురస్కరించుకొని మెప్మా, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ..

-మిగతా 2లో



8లో

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు

కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

# వెంటిలేటర్‌పై కూటమి ప్రభుత్వం

- అగ్రిగోల్డ్ భూములను పరిశీలించిన కాకాణి
- అక్రమంగా వృక్ష సంపదను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి
- తహసీల్దారుకు వినతి పత్రం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం 8 నెలలకే చెప్పిన హామీలను ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడంతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని, ఏ క్షణాన ఎన్నికలు జరిగినా వెంటిలేటర్‌పై కూటమి ప్రభుత్వం ఉందని కాకాణి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా శనివారం వరికుంటపాడు మండలంలో సీఐడీ జప్తు చేసిన అగ్రిగోల్డ్ భూములలో అక్రమంగా యూకలిప్టస్ చెట్లను నరికి, తెలుగుదేశం నాయకులు సొమ్ము చేసుకున్న విధానాన్ని ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పరిశీలించి, అగ్రిగోల్డ్ భూములతో పాటు, భూములలోని సంపదలను కాపాడుకోవడంతో పాటు, అక్రమంగా వృక్ష సంపదను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ తహసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ భూములను పరిశీలించడానికి విచ్చేసిన వైసీపీ బృందానికి స్థానిక మండల కన్వీనర్ మండల తిరుపతి నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు, జేసీఎస్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పోలిపోయిన మల్లికార్జున, ముడియాల మురళీకృష్ణ రెడ్డి, ముల్లంగి శీను, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ.. కూటమి పాలనకన్నా బ్రిటిష్ పాలనే బాగుండేదేమోనన్న అభిప్రాయం స్థానికులు వ్యక్తపరచడం శోచనీయమన్నారు. కూటమి పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో, ప్రజలలో ప్రబలుతున్న వ్యతిరేకత చూస్తే అర్థమవుతుందని, రాష్ట్రం అన్ని విధాలా అధోగతి పాలైందంటూ ప్రజలు తీవ్ర కలత చెందుతున్నారు. వరికుంటపాడు మండలంలో దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఏపుగా పెరిగిన, 15 ఏళ్ల వయసున్న యూకలిప్టస్ చెట్లను నరికి వేసి, ఎకరాకు 5 లక్షల చొప్పున 70 ఎకరాలలో సుమారు మూడు కోట్లకు పైగా పచ్చ బ్యాచ్ దోచుకుంటున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అనుకూల పత్రికలలోనే అక్రమంగా కలప తరలించిన వారు స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అనుచరులని పేర్కొనడం గమనార్హం. కోట్లాది రూపాయలు విలువైన సంపదను అక్రమంగా తరలిస్తున్నా.. రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించు కోకుండా చోద్యం చూస్తూ ఉండిపోయారు. అగ్రిగోల్డ్ భూములను జప్తు చేసిన సీఐడీ విభాగంలో కూడా ఏమాత్రం చలనం లేకపోవడంతో, పోలీసులు మిన్నకుండిపోయారు. నెల్లూరు జిల్లాలో కలెక్టర్, ఎస్పీల మెతక వైఖరితో జిల్లాలో పరిపాలన తల లేని మొండంలా తయారైందన్నారు. చంద్రబాబు నాయుడు అగ్రిగోల్డ్ బాధితుల గోడు పట్టించుకోకుండా, అగ్రిగోల్డ్ భూముల నుండి అక్రమంగా కలప తరలించిన వారికి అండగా నిలవడం దౌర్భాగ్యమన్నారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వల్లనే జిల్లాస్థాయి అధికారులు మౌనం దాల్చారని వార్తలు వినిపిస్తున్నాయన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయకుండా, అగ్రిగోల్డ్ భూములను ఇతరులకు స్వాధీన పరచడం, భూముల నుండి సంపద తరలించి సొమ్ము చేసుకోవడం పట్ల, అగ్రిగోల్డ్ బాధితులలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. అగ్రిగోల్డ్ భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని బాధితులకు పంచ కుండా, తెలుగు తమ్ముళ్లు వాటాలు వేసుకొని పంచుకోవడం అన్యాయమని, అగ్రిగోల్డ్ భూములలో అక్రమంగా కలప తరలించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమంగా కలప తరలించిన వారిపై కఠిన చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కార్యకర్తలు అండగా జగనన్న 2.0

**- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి**

గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడి కార్యకర్తలను సరిగ్గా పట్టించుకోలేదని జగనన్న 2.0లో ప్రతి కార్యకర్త మాటే విధంగా పరిపాలన సాగుతుందన్నారు. కుటుంబ ప్రభుత్వం వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేయడం దారుణమన్నారు. వైఎస్ఆర్‌సీపీ కుటుంబ సభ్యులెవరూ అధైర్య పడవద్దని కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు.

# సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటా : ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర

*(మొదటి పేజీ తరువాయి)*



మాట్లాడుతూ.. ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీసీ, ఎస్సీలకు కేటాయించడం ద్వారా తెలుగుదేశం పార్టీ, తాను బలహీన వర్గాల పక్షపాతి అని మరోమారు రుజువు చేసుకుందన్నారు. జిల్లా సమస్యలను శాసనమండలి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంతో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రులకు, పార్లమెంటు, శాసనసభ్యులకు, చైర్మన్‌లకు, జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనను అక్కున చేర్చుకున్న ఉమ్మడి జిల్లా టీడీపీ కుటుంబ సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, తాళ్ళపాక అనురాధ, కోటంరెడ్డి. గిరిధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రవణయ్య, మామిడాల మధు, ధర్మవరపు సుబ్బారావు, కొండూరు పాల్ శెట్టి, తెలుగు యువత అధ్యక్షుడు కాకర్ల. తిరుమల నాయుడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, టీఎన్ఎస్ఎఫ్ షేక్ అమ్రుల్లా, అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీదా రవిచంద్రను సత్కరించిన బీసీ మహిళలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర రెండో సారి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజా యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ మహిళలు శనివారం నెల్లూరు మాగుంట లేఔట్‌లోని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవిచంద్రకు శాలువాలతో పాటు పుష్పగుచ్చాలు అందజేశారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పద్మజ యాదవ్‌ను కూడా మహిళలు సన్మానించారు. కార్యక్రమంలో అన్నంగి రమణయ్య, నాగేంద్ర, రామ చంద్రయ్య, ఉడతా శైలజ యాదవ్, సుగుణమ్మ, సుమతి, సుజాత, మౌనిక, నికిత, షమీమ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ రహిత బుచ్చిరెడ్డిపాళెం సాధనకు కృషి చేద్దాం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుందని, స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం మన కోసం.. మన పరిసరాల పరిశుభ్రత కోసం చేపట్టిన కార్యక్రమన్నారు. స్వచ్ఛతను దైనాందిని జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ప్రజలకు మనవి చేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయవలసిందిగా బుచ్చిరెడ్డిపాళెం ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని, ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజి కాలువల్లో చేరి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం కల్గించడమే కాకుండా దోమల వ్యాప్తికి కారణం అవుతున్నాయన్నారు. ప్లాస్టిక్‌లోని రసాయనాలు ఆహారంలో కలిసిపోయి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులకు కారణమవుతాయని వివరించారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు లేదా కాగితపు సంచులు ఉపయోగించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణంతో పాటు ఆయురారోగ్యలను కాపాడుకోవలసింది బుచ్చిరెడ్డిపాళెం ప్రజానీకానికి మనవి చేశారు. ఇంటికో చెట్టు నాటి క్లీన్ అండ్ గ్రీన్ బుచ్చిరెడ్డి పాళెం సాధనలో కృషి చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు బెలూన్ మల్లారెడ్డి, తాళ్ల వైష్ణవి, కోటంరెడ్డి లలితమ్మ, కత్తి శ్రీదేవి, ఏఈ వెంకటేష్, మెప్మా సీఓ నర్మదా, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి సంపూర్ణ సహకారంతోనే
# స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాకారం



*(మొదటి పేజీ తరువాయి)*

నిషేధిస్తే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నూరుశాతం విజయవంతం అవుతుందన్నారు. ఈ దిశగా ప్రజలందరూ ముందడుగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**ప్లాస్టిక్ వాడకం..క్యాన్సర్‌కు కారణం : కమిషనర్ సూర్యతేజ**

ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి కూడా అత్యంత హానికరమని, ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్‌కు కారణమని మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ అన్నారు. నగరంలోని 54 డివిజన్లలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసులు భూమిలో కరగవని, వీటిని కాల్చితే ఆ గాలి పీలిస్తే క్యాన్సర్ ప్రబలుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నయంగా బయోడిగ్రేడ్ కవర్లు, జూట్‌బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. వేడివేడి ద్రవాలను పాలిథిన్ కవర్లలో తీసుకెళ్లడం వలన ప్లాస్టిక్ అణువులు శరీరంలోకి ప్రవేశిస్తాయని, ఇది అత్యంత ప్రమాదకర క్యాన్సర్‌కు కారణంగా కమిషనర్ చెప్పారు. భూమిలో ప్లాస్టిక్ పదార్థాలు కరగకుండా అలాగే వుండి మొక్కలకు కూడా ప్రమాదకరమని, మొక్కల్లో ప్లాస్టిక్ పదార్థాలు కలిసి మనం తినే కూరగాయలు కూడా హానికరంగా మారతాయన్నారు. నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలందరూ తమవంతు సహకారం అందించి ప్లాస్టిక్‌రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలందరికీ క్లాత్ బ్యాగులను కలెక్టర్, కమిషనర్ పంపిణీ చేశారు. స్టోన్‌హౌస్ పేట ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు, దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను కలెక్టర్, కమిషనర్ వివరించారు. ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలను వివరిస్తూ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులపై దోర్నాల హరిబాబు, శంకర్ స్కిట్ ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కామాక్షి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో రైతు సంఘ నాయకుల చర్చలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనక పోవడం విషయమై మండల వ్యవసాయ అధికారి, మండల తహసిల్దార్‌తో సంఘ నాయకులు శనివారం చర్చించారు. ప్రభుత్వం ప్రకటనల వరకే పరిమితమై ఉన్నదని ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితులు లేవని వరి కోతలు ప్రారంభ దశలో ఉన్నప్పుడే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ఇలాంటి పరిస్థితులు ఉంటే మార్చి 20, 25 తేదీలలో వరి కోతలు పూర్తిస్థాయిలో జరిగే సమయంలో మరి అధ్వాన పరిస్థితులు ఏర్పడతాయని ఏపీ రైతు సంఘ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కేవలం జిల్లా వ్యాప్తంగా 300 కొనుగోలు కేంద్రాలను స్థాపించామని రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేస్తామని ఆర్భాటపు ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసే విషయంలో స్పష్టమైన విధానం ఏది అమలు కావడం లేదని అర్థమవుతున్నదన్నారు. రైతులు నేరుగా అడగలేని స్థితిలో ఉండడం కేవలం కొనుగోలు కేంద్రాలను మాత్రమే పెట్టి కొనుగోలుకు సంబంధించిన ప్రక్రియలో ఎటువంటి ప్రభుత్వ సహాయం ఉండడం లేదని రైతు సంఘం నాయకులు తెలియజేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ధాన్యం ఎత్తేందుకు గోతాలను అడగగా ఇచ్చేందుకు వారి వద్ద లేవని తెలిపారు. ముందే అనుకూల వాతావరణ పరిస్థితుల వలన దిగుబడి తక్కువగా ఉందని ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులకు పుట్టి ఒకటికి 17,800 రూపాయల వంతున అమ్ముకుంటున్నారని ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఒక పుట్టికి 1700 తేడా ఉందని ఎకరాకు 5000 రూపాయలు నష్టపోవడం జరుగుతుందని రైతు నాయకులు తెలియజేశారు. రైతులకు అండగా ఉండేందుకు పలుమార్లు జిల్లా అధికారులు సమావేశం నిర్వహించి చివరకు ధాన్యం కొనుగోలు సమయంలో అధికారులు సరైన సహకారం అందించడం లేదని రైతులను ఆదుకునేందుకు ప్రకటనలు కాకుండా నేరుగా సహాయం అందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ భీమా పధకాన్ని సద్వినియోగం చేసుకువాలి




## మేనేజర్ మహమ్మద్ మున్వర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా ప్రవేశపెట్టబడిన ప్రమాద బీమా పథకాన్ని (జనరల్ ఇన్సూరెన్స్) తమ బ్యాంక్ ఖాతాదారులు ఉపయోగించుకోవాలని ఆత్మకూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మహమ్మద్ మున్వర్ కోరారు. గతంలో ఉన్న ప్రమాద బీమా పథకాన్ని రెట్టింపు చేస్తూ నూతన విధి విధానాలతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమాద బీమా పథకం ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు ఏడాదికి 2వేల రూపాయలు ప్రీమియం చెల్లించిన యెడల ఏడాదిపాటు ఈ పాలసీ అమలులో ఉంటుందని, ఈ పాలసీ పొందినవారు పాలసీ పొందిన నాటి నుండి ఏడాది కాలం పాటు ఏదైనా ప్రమాదవశాత్తు మరణం సంభవించిన లేదా పూర్తిస్థాయి అంగవైకల్యం ఏర్పడిన యడల పాలసీదారుని కుటుంబానికి 40లక్షల రూపాయలు నగదును చెల్లిస్తారని తెలిపారు. గతంలో ఉన్న ఈ పాలసీ విధివిధానాలలో మార్పు చేసి రెండు వేల రూపాయలు చెల్లించి పాలసీ పొందితే ప్రమాదవశాత్తు మరణాలలో 40లక్షల రూపాయలు అందించే విధంగా రూపొందించినట్టు తెలిపారు. వీటితోపాటు పాలసీ పొందిన వారు ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో అంబులెన్స్ లేదా ప్రైవేటు వాహనాన్ని ఉపయోగించిన వాటి ఖర్చులు, పాలసీదారుడు మరణించిన సమయంలో వారి కర్మకాండ ఖర్చులకు చెల్లిస్తారని తెలిపారు. తమ బ్యాంకు ఖాతాదారులు ఈ ప్రమాద బీమా పాలసీని తీసుకొని ఏవైనా అనుకోని ప్రమాదాల సమయంలో వారి కుటుంబ రక్షణగా ఉపయోగించుకోవాల్సిందిగా తెలిపారు. తమ పాలసీదారులు ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో వారి కుటుంబానికి అండగా ఉండాలని ఈ పథకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ పాలసీ పొందేందుకు బ్యాంకు సిబ్బందిని గాని లేదా తనను గాని సంప్రదించవచ్చునని మహమ్మద్ మున్వర్ తెలిపారు.

# దేవరపాలెంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెం గ్రామపంచాయతీ నందు శనివారం జరిగిన కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్, దేవరపాలెం గ్రామ ఉప సర్పంచ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేశారు. ప్లాస్టిక్ వాడడం వలన మన ఆరోగ్యంతో పాటు పర్యావరణం కూడా అత్యంత హానికరమని తెలియజేశారు. ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్ కారకమని తెలియజేశారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాన్ని వివరిస్తూ ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా వస్తువులపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. గ్రామంలో ట్రాన్సిట్ వాక్ నిర్వహించి స్థానికంగా రోడ్లు మార్జిన్‌లో ఉన్న టిఫిన్ షాప్స్ వారికి, తోపుడు బండ్లు వారికి, కిరాణా షాప్స్ వారికి అవగాహన కల్పించి స్వర్ణాంధ్ర సాదించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచంద్రా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను మండల కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థలను తొలిగించారు.

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గంగిరెడ్డిపల్లి వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన లేఅవుట్లో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపడుతున్నట్లు గృహనిర్మాణ శాఖ డీఈ పీరా పేర్కొన్నారు. శనివారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డితో కలిసి లేఅవుట్ను పరిశీలించి లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో లేఅవుట్లో ఆప్షన్-3 కింద 141 మంది లబ్ధిదారులకు ఇళ్లుమంజూరయ్యాయన్నారు. వివిధ దశల్లో పనులు జరగ్గా కొన్ని కారణాల వల్లనిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్ పది రోజుల్లో పనులు ప్రారంభించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తానని అంగీకరించారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలు పాటించి లబ్ధిదారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణాల సమయంలో లబ్ధిదారులు దగ్గరుండి పనులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ వర్కుఇనస్పెక్టర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై గ్రామసభ ర్యాలీ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రకి సంబంధించి ప్రతినెల నిర్వహించుకునే మూడో శనివారం కనుక ఇందుకూరుపేట బిట్-2 నందు గ్రామసభ నిర్వహించి ప్రతిజ్ఞ చేసి ర్యాలీ జరిపి మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్‌ని నిషేదించు విషయం గురించి ప్రతి ఇంటిలో డస్ట్ బిన్‌లు ఉపయోగించి తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విషయం గురించి కాలువల్లో చెత్త వేయకుండా నిరోధించే విషయం గురించి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల నిర్వహణ గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా స్లోగన్లతోటి తెలియజేశారు.

### 2013 భూ సేకరణ చట్టం ప్రకారం

## నష్ట పరిహారం ఇవ్వండి : సీపీఎం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ నుంచి కృష్ణపట్నం వరకు నిర్మాణం అవుతున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్‌లైన్ నిర్మాణానికి సంబంధించి భూమి కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నాలుగు రెట్లు అదనపు నష్ట పరిహారం చెల్లించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని శ్రామిక భవనం నందు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్ లైన్ బాధిత రైతుల సదస్సు జరిగింది. సదస్సుకు రైతు ఆ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడారు. పైపులైన్ నిర్మాణం కూడా 15 అడుగుల లోతులో చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసులు, అంకయ్య, మల్లికార్జున్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

### కొత్త వెల్లంటి గ్రామంలో గలసమిట్ట ఇళ్ళ మధ్యలో నిర్మించిన

# సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రల 8వ రోజు పర్యటనలలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం కొత్త వెల్లంటి గ్రామంలో గలసమిట్ట ఇళ్ళ మధ్య నిర్మించిన సెల్ టవర్‌ను, గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మధ్యాహ్న భోజనం సెంటర్‌ని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలో గత 8 రోజులుగా పర్యటనలు జరుగుతున్నాయని అనేక సమస్యలను గుర్తించారని కొత్త వెల్లంటి గ్రామంలో గలసమి ట్టలో ఇళ్ళ మధ్యలో సెల్ టవర్‌ను నిర్మించడం వల్ల సెల్ టవర్ నుంచి వస్తున్న రేడియేషన్ ప్రభావంతో ఇక్కడ నివసిస్తున్న వారు కిడ్నీ వ్యాధులకు అనేక రకాల రోగాల బారిన పడుతున్నారని, కాబట్టి ఇళ్ళ మధ్యలో నిర్మించిన సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని తెలిపారు. మండలంలో ప్రధానంగా ప్రతిరోజు ప్రమాదకరంగా మారిన పొట్టే పాలెం కలుజుపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టాలని, అలాగే ములుమూడి కలుజు పై బ్రిడ్జి నిర్మాణం, పొట్టే పాలెం ఇసుక రీచ్‌లో ట్రిపర్లతో జరుగుతున్న ఇసుక దోపిడీని అరికట్టాలని, నరసింహకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, మొగల్లపాలెంలో నూతనంగా నిర్మించిన షటిల్, బ్యాట్మెంటన్, ఇండోర్ స్టేడియాలను వెంటనే క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మధ్యాహ్న భోజనం సెంటర్లను పరిశీలించి మాట్లాడుతూ.. వరి కోతలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయని రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు మిల్లర్లకు తెగనమ్ముకోకుండా రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్‌లోని తల్లికి వందనం, మహిళలకు ఫ్రీ బస్సు పథకాలను వెంటనే అమలు చేయాలని సెకితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి మించిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మండల కమిటీ సభ్యులు ఎం.వి రమణ, పర్చూరు ప్రభాకర్, శ్రీపతి దయాకర్ మరిమేసి కామాక్షయ్య గంగాల వెంకట రమణయ్య జడ వెంకటేశ్వర్లు కొర్రా చిన్న అంకయ్య సాదేపల్లి ఏడుకొండలు, కాకాని వెంకటేశ్వర్లు కవిలి సురేష్, గిరిబాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాము ఆర్ట్ తారక్‌ను అభినందించిన ఆర్టీసీ డీఎం



**కావలి, మేజర్‌న్యూస్ :** తిరుపతి నుండి విజయవాడకు వెళుతున్న ఆటోనగర్ డిపోకు చెందిన బస్సులు నెల్లూరు వరకు ఒక ప్రయాణి కురాలు తన పరుశును సీట్లు పెట్టి మరచి బస్సు దిగి వెళ్లిపోవడం జరిగింది. ఇది గమనించిన కావలికి చెందిన యనమల రాము ఆర్ట్స్ వడ్డీ పాలెంలో తను పనిచేయుచున్నారు. ఆ పర్సును తీసుకొని బస్ డ్రైవర్ అయిన డి.రవికు అందించారు. బస్సు కావలికి చేరిన తరువాత ఇద్దరు కలిసి కావలి డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులకు అందజేశారు. డిపో మేనేజర్ వారి సమక్షంలో పరుసు తెరిచి చూడగా అందులో విలువైన రెండు బంగారు దండలు, ఒక ఉంగరం 6వేల నగదు ఉన్నాయి. వరుసలోనే ఉన్న ఆధారాలను బట్టి ప్రయాణికు రాలిని గుర్తించి ఆమెతో ఫోన్లో మాట్లాడి ఆమెకు కావలి రెండో పట్టణలో కానిస్టేబుల్‌గా పనిచేయుచున్న తిరుపతి స్వామి ద్వారా చేర్పించడం జరిగింది. చిన్న విషయాల్లోనే ఎంతో బంధువుల మధ్య ఆస్తుల తగాదా ఉన్న తరుణంలో ఇంత విలువైన వస్తువులను నిజాయితీగా అప్పచెప్పిన యనమల తారక్‌ను ఆర్టిసి డిపో మేనేజర్ రాపూర్ శ్రీనివాస్లే కాకుండా కావలి పట్టణంలోని ప్రజలు అతనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జర్నలిస్ట్ బాబు మృతి పాత్రికేయరంగానికి తీరని లోటు : మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఆవుల వెంక టేశ్వర్లు వారి మృతికి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేస్తూ అనంతరం వారు మాట్లా డుతూ.. ఆయన మృతి పాత్రికే రంగా నికే కాకుండా వ్యక్తిగతంగా మాకు తీరం లోని తెలిపారు. గత కొన్ని సంవత్స రాలుగా పార్టీకే రంగాల్లో పనిచేస్తూ, జర్నలిస్టుగా మంచిగా అందరితో ఉండేవారని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ భగవంతుడు మనోధయాన్ని ఇవ్వాలని తెలిపారు.

## 18న సామాజిక తనిఖీ ప్రజావేదిక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 18న సామాజిక తనికీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీఓ శ్రీని వాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను సామా జిక తనిఖీ బృందం పరిశీలన చేసిం చన్నారు. పనుల పరిశీలనకు సంబం ధించిన వివరాలను ప్రజావేదికలో వెల్లడించనున్నారని ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## మొక్కలు నాటి పెంచడం సర్వదా శ్రేయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజం లోని అందరూ మొక్కలు నాటి పెంచడం సర్వదా శ్రేయమని పలువురు అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు, సకాలంలో వర్షాలు కురిసేందుకు మొక్కలు విరివిగా నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, పట్టణ టీడీపీ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, బ్రేక్ ఇన్స్పెక్టర్ రాములు, ఎక్సైజ్ శాఖ సీఐ రవణమ్మ, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జి రెడ్డి, కౌన్సిలర్లు గౌస్ బాషా, భాస్కర్ రెడ్డి, శివకోటారెడ్డి, రామాదేవి, పెంచలయ్య, వేణు, మహబూబ్ బాషా అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ కార్యాలయ సచివాలయ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో 23న

## మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి పర్యటన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డిలు ఈనెల 23వతేదీ ఆత్మకూరులో పర్యటించాను న్నారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో 23న, ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఆత్మకూరు నియోజక వర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సముదాయం ఎదురుగా ఉన్న స్టేడియం ప్రక్కన గ్రౌండ్ నందు "ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం' ఏర్పాటు చేసామని మంత్రి కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. తదుపరి అందరికీ భోజన వసతి ఏర్పాటు చేయబడినవన్నారు.కావున ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయానికి కృషి చేసిన కార్యకర్తల, అభిమానులు అందరూ ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తూ.. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యులందరికీ సదరు సమాచారం తెలియజేసి, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు రూరల్, అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్ పేట, సంగం, చేజర్ల మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అందరూ సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

## ప్లాస్టిక్ నిషేధించమంటూ ఆత్మకూరులో ర్యాలీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించేందుకు శనివారం మునిసిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు ర్యాలి నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డీవో భూమిరెడ్డి పావని జెండా ఊపి ప్రారంభించిన ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి ప్లాస్టిక్ వద్దు పేపర్ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీలో ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ టిడిపి అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, బ్రేక్ ఇన్స్పెక్టర్ రాములు, ఎక్సైజ్ శాఖ సీఐ రవణమ్మ, అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ కార్యాలయ సచివాలయ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి పట్టణంలో నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో సునీత, షబ్బీర్ కాలనీ పాఠశాలలో ఎంఈవో మస్తాన్ వలి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామిల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మం డల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, పంచాయతీ ఈవో కరీముల్లా. ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం. ఏపీవో శ్రీనివాసులు, ఏపీఎం ఖాజారంతుల్లా తదితరులు పాల్గొన్నారు.


# కాశీనాయన పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని శ్రీ కాశినాయన ఆశ్రమ పాఠశాల 14వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిత్యాన్నాడాత, శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి ప్రమేశ్వరరెడ్డి విద్యార్థులకు స్ఫూర్తి దాయకమైన సందేశాన్ని అందించి పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల అభివృద్ధి కొరకు ఒక లక్ష రూపాయల విరాళం అందచేశారు. విద్యా కానుకను ప్రకటించిన నిత్యాన్నదాత, కంచి పరమేశ్వర రెడ్డి వారు ప్రకటించిన దాతృత్వానికి విచ్చేసిన అతిధులు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆత్మకూరు ప్రజానీకం కరతాళ ధ్వనులతో వారి సంతోషాన్ని తెలియజేసి వారిని సన్మానించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ కాశి నాయన ఆశ్రమ పాఠశాల 14వ వార్షికోత్సవ సందర్భంగా మిమ్మల్ని అందరిని కలవడం నా అదృష్టంగా భావిస్తున్నాన న్నారు. ఈ పాఠశాల ఒక పవిత్రతతో కూడినది పవిత్రమైన వ్యక్తులు, పవిత్రమైన ఆర్గనైజేషన్‌తో స్వార్థం లేకుండా నిస్వార్ధంగా పనిచేస్తూ సమాజానికి నిలువెత్తు నిదర్శనం శ్రీ కాశి నాయన ఆశ్రమం ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా ఒక్క రూపాయి కూడా ఆశించకుండా విద్యార్థులకు ఎంతో చక్కని విద్యను అందిస్తు మంచి రుచికరమైన భోజనం, పిల్లలకి యూనిఫామ్, ఎన్నో సౌకర్యాలను అందిస్తున్న ఈ కాశి నాయన ఆశ్రమ పాఠశాల ఎంతో పవిత్రమైనదన్నారు. కనుక విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి కార్పోరేట్ పాఠశాలలో చేర్పించాలి అనే ఆలోచన కాకుండా ఈ కాశి నాయన ఆశ్రమ పాఠశాలను నమ్మి 01 తరగతి నుంచి 5వ తరగతి వరకు 175 మంది పిల్లలను ఈ పాఠశాలకు పంపుతున్నందుకు మీకు తమ ట్రస్టు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆత్మకూరు సీఐ గంగాధర్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకి ఆత్మకూరు ప్రజానీకానికి చాలా చక్కని సూచనలు అందించినందుకు, మహాశివరాత్రి నాడు ఆత్మకూరు ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా శాంతి భద్రతలను కాపాడినందుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులను ఉద్దేశించి పరీక్షా ఫలితాలలో మార్కులు ఒక్కటే కాదు మార్కులతో పాటు క్రమశిక్షణ, సంస్కారం అనేవి చాలా ముఖ్యం ఇవి రెండు మీకు ఉంటే మీరు ఎందరికో మార్గదర్శకం అవుతారన్నారు. అలాగే తల్లిదండ్రులను ఉద్దేశించి మీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాము అనేది కాకుండా పిల్లలపై పర్యవేక్షణ ప్రతి తల్లిదండ్రులు వారంలో ఒకసారైనా లేదా నెలలో ఒకసారైనా ఆ స్కూల్స్ వెళ్లి మీ పిల్లలు ఏ విధంగా చదువుకుంటున్నారు స్కూల్లో ఎలా నడుచుకుంటున్నారు అనేది ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. శ్రీ కాశినాయన ఆశ్రమ పాఠశాల అభ్యున్నతికి విద్యా కానుక క్రింద లక్ష రూపాయలు పాఠశాల ప్రారంభం నాడు జూన్ మాసంలో అందిస్తామని ప్రకటించారు ఆ లక్ష రూపాయలతో పిల్లల పుస్తకాలకు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు వారి దాతృత్వానికి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి



ఒక్కరు కరతాళ ధ్వనులతో వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ 14 సంవత్సరాల నుంచి ఈ కాశి నాయన ఆశ్రమ పాఠశాలను విజయవంతంగా నడుపుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తున్న ఉపాధ్యాయులకు, ఇక్కడికి విచ్చేసిన అతిధులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆత్మకూరు ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు గురించి క్లుప్తంగా వివరించి వారికి ప్రత్యేక కృతజ్ఞతా పూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది మానవహారం ప్రదర్శించారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి దుకాణదారులకు ప్లాస్టిక్ అమ్మడం వినియోగించడం నిశ్శబ్దమని కాటన్, జ్యూట్ వంటి సంప్రదాయక సంచులను వాడాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పురుషోత్తం మాట్లాడుతూ.. ఈనెల థీమ్ అయినటువంటి ప్లాస్టిక్లను పూర్తిగా నివారించాలని లక్ష్యంతో శనివారం అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు, ర్యాలీలు, స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారు. మండల ప్రజలందరూ స్వచ్ఛంద సాధనకు తమ వంతు భాగస్వామ్యం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి రాఘవేంద్ర, వెలుగు ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి ఇంద్రాణి, సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కండి : ఎంపీడీవో

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని ఏఎస్ పేట ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు శనివారం మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అనుమసముద్రంపేట గ్రామపంచాయతీ నందు నిర్వహించిన గ్రామసభలో పాల్గొని సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎంపీడీవో ప్రజల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుండి దర్గా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తడి చెత్తకు గ్రీన్ డస్ట్ బిన్, పొడి చెత్తకు బ్లూ డస్ట్ బిన్, హానికరమైన చెత్తకు రెడ్ డస్ట్ బిన్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించినట్లయితే దుకాణా దారులకు జరిమానా వేస్తామని తెలిపారు. గ్రామంలోని రోడ్డు మధ్యలో ఉన్న దుకాణదాలకు హెూటల్స్ తదితర



దుకాణదారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీల్, పంచాయతీ కార్యదర్శులు, షరీఫ్ వినాయక్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరువీధి ప్రసాద్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గరుడ సేవ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ వస్తావని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని ప్రముఖ ఆర్యవైశ్య నేత టిడిపి నాయకులు తెలివిది ప్రసాద్, తిరివీది బ్రహ్మయ్య ఆధ్వర్యంలో స్వామివారిని పురవీధుల్లో బాలసంచ కాలుస్తూ విద్యుత్ కాంతుల మధ్య పట్టణంలో అనేక వీధుల్లో ఊరేగించారు. అనంతరం వాసవి లెజెండ్స్ మహిళలు కోలాటం, వేస్తూ డీజే డాన్సులతో గరుడసేవ బత్సవాన్ని ఘనంగా వీక్షకులకు కనువింపుగా నిర్వహించారు. అనంతరం వారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకునిగా షాహుల్ హమీద్



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పనిచేయుచున్న ప్రతి వైసిపి అనుబంధ విభాగ సంస్థలకు పదవులు పంపిణీలో భాగంగా కావలి మాజీ కౌన్సిలర్ షాహుల్ అహ్మద్‌కు రాష్ట్ర మైనారిటీ నాయకులుగా నియమితులయ్యారు. రాష్ట్ర వైసిపి కార్యాలయం నుండి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నియామక పత్రాన్ని అందించారు. అనంతరం షా హుల్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇవ్వడం అని నాకు పదవి వచ్చేందుకు సహకరించిన కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి అలాగే అందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి నమ్మకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## పంటపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంటపాలెం గ్రామపంచాయతీలో శనివారం అధికారులు స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. పంచాయతీ కార్యదర్శి చలపతి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరయ్యారు. గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను కొనసాగిస్తూ పారిశుధ్యం పనులు చేపట్టారు. విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ ఆలపాక మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి అధికారులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి అహుతి కాకుండా చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకనాలపల్లి బీట్ పరిధిలోని అంకమ్మబావి ప్రాంతంలో గురు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టారు. సమాచారం అందుకున్న పారెస్టు బీట్ ఆఫీసుర్లు భానుతేజ, చిన్నపురెడ్డిలు బేస్ క్యాంపు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరున్నారు. అనంతరం మిగిలిన ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా నిరోధక చర్యలు చేపట్టారు. అడవులకు నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని, ప్రతిఒక్కరు సహకరిం చాలని వారు కోరారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** 17వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని డిపార్ట్మెంటల్ అధికారి చీఫ్ తెలిపారు. మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జడ్పీ హైస్కూల్ మోడల్ పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎంఈఓ-2 డి.సాయి ప్రసాద్ ఏఎస్ పేటలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన బెంచీలు త్రాగునీరు లైట్లు ఫ్యాన్లు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తారని పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. మండలంలోని చిరమణ గుడిపాడు శ్రీకొలను ఏఎస్ పేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు కేజీబీవీ మోడల్ పాఠశాల ఠాగూర్ పాఠశాల విద్యార్థులు మండల కేంద్రమైన ఏఎస్పేట లోని రెండు సెంటర్లలో పదో తరగతి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు ఈ రెండు సెంటర్లలో మొత్తం 248 మంది విద్యార్థులు పరీక్షలకు పాల్గొననున్నట్లు తెలిపారు ఏఎస్ పేట లోని జడ్పీ హైస్కూల్లో పరీక్ష కేంద్రం లో 104 మంది మోడల్ పాఠశాల పరీక్షా కేంద్రంలో 144 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు అలాగే మండలంలోని కావలి ఎడవల్లి గుంపర్లపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు కలిగిరి పరీక్షా కేంద్రంలో దూబుగుంట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు వింజమూరులో పదవ తరగతి పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈఓ డి.సాయి ప్రసాద్ తెలిపారు.



## ఎమ్మెల్సీ బీద రవిచంద్రకి కేతంరెడ్డి అభినందనలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వరుసగా రెండోసారి ఎమ్మెల్సీ కావడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లోని బీద రవిచంద్ర నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికనందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రవిచంద్ర గారి కష్టానికి గుర్తింపు లభించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిప్పంటుకుని వృద్ధునికి తీవ్ర గాయాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కుర్రపల్లి బీసీ కాలనీలో శనివారం ప్రమాదశాత్తు ఒంటికి నిప్పంటుకుని కూర్మాచి చినపెంచలయ్యకు తీవ్ర గాయాలైన సంగటన శనివారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. చిన పెంచలయ్య తన ఇంటి ఆవరణలో వేడినీళ్లు కాచేందుకు పొయ్యి మంట వేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు లుంగీకి అంటుకుని పైకి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించడంతో వారు చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యుల సూచన మేరకు అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు.

# చింతా రెడ్డిపాళెం నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం 12వ డివిజన్, చింతా రెడ్డిపాళెం నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవిడ్ సింగల్ యూస్ ప్లాస్టిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క పౌరుడు సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని మానేయాలి. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని పంచాయతీల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడోశనివారం ఒక్కొక్క లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగంకు బదులుగా గుడ్డ సంచులు, మన వంటగదులలో వాడే ఆహార పాత్రలు మట్టి, స్టీల్ లేక రాగి పద్దార్థాలతో తయారు అయినటుంటివి వాడాలి. ఇలాంటి జాగ్రత్తలతో మన భవిష్యత్తుతోపాటు భావితరాల భవిష్యత్తును కూడా కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తే చర్యలు

▸ మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పలు షాపులపై మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపుల నుండి కొనుగోలుదారులకు ప్లాస్టిక్ కవర్లు అందించడం షాపుల లో ప్లాస్టిక్ కవర్లను వాడుకం చేయరాదని వారికి సూచించారు. షాపులకు వచ్చే ఖాతాదారులకు కూడా ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని దానివల్ల కలిగే నష్టం గురించి వివరించారు. ఖాతాదారులకు ప్లాస్టిక్ కవర్లు ఇవ్వవద్దని పేపర్ కవర్లు మాత్రమే ఉపయోగించాలని తెలియపరుస్తూ మొదటిసారి సూచన చేస్తున్నామని, మరోసారి తమ సిబ్బంది తనిఖీ నిర్వహించిన సమయంలో ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తూ పట్టుపడితే జరిమానా విధిస్తామని కమిషనర్ గంగా ప్రసాద్ హెచ్చరించారు.

# పర్యావరణంతోపాటు ప్రజల ప్రాణాలను కాపాడుకుందాం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ శనివారం ఉదయం ఏడు గంటలకు స్థానిక చిల్డ్రన్స్ పార్క్ నందు కార్పొరేషన్ అధికారులు సిబ్బందితో కలిసి పాల్గొని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్కు నిషేధించాలని కోరుతూ పార్కులోని వాకర్స్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. అనంతరం పార్కు మొత్తం కలియతిరిగి అక్కడ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి నెల్లూరు నగర కార్పొరేషన్ సిబ్బందికి అప్పుజెప్పడం జరిగింది. పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాన్ని స్థానికంగా కార్పొరేషన్ అధికారులు విజయవంతం చేసే పనిలో భాగంగా నగరంలోని 64 కార్పొరేషన్ పార్కుల్లో, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇతర కార్యాలయాల్లో అలాగే నగరంలో ఇంటింటికి తిరిగి ప్రజలను జాగృతం చేసే పనిని జనతా వాకర్స్ అసోసియేషన్ చేపడుతుందని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం ద్వారా ప్రజలలో అనేక రకాలైనటువంటి క్యాన్సర్లు ఏర్పడుతున్నాయని దీనిపైన ప్రజలకు పూర్తి అవగాహన కలగాల్సిన అవసరం ఉందని ప్రజలు యూస్ చేస్తున్న ప్లాస్టిక్ వలన మనుషుల ప్రాణాలకే కాకుండా జంతువులకు కూడా పెను ప్రమాదం ఉన్నదని మనుషుల ద్వారా ఉపయోగించే ప్లాస్టిక్ కవర్ల వలన అనేక జంతువులు మరణిస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జనపనార, గుడ్డ, కాగితపు సంచులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. జనతా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్ని పార్కుల్లో కరపత్రాల రూపంలో షార్ట్ ఫిలిం రూపంలో సోషల్ మీడియా, ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి నెల్లూరు జిల్లాకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న స్వచ్ఛ సింహపురి కార్యక్రమానికి మొదటి స్థానాన్ని తెచ్చే దిశగా అధికారులతో కలిసి పని చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల మధు, పోలిచెర్ల ఉదయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు దామెర్ల శివప్రసాద్, తిరకాల శివా గౌడ్, గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, తులసి, దుష్యంత్. జిల్లా కార్యదర్శులు తనుకు ముని బాబు, పైడి చరణ్ తేజ, దోర్నాధుల పవన్ కుమార్ గౌడ్, ప్రధ్యుమ్నా రెడ్డి, కట్టా సురేందర్ రెడ్డి, చిల్డ్రన్స్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్రలో భాగస్వాములు కావాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలంలోని రాష్ట్ర తహసీల్దార్ కార్యాలయ ప్రాంగాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ యనమల నాగరాజు పేర్కొన్నారు. శనివారం సిబ్బందితో కలిసి ఆయన తహసిల్దార్ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాకాణి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటపాడు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొని కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రసంగించారు. ఆత్మీయ సమావేశానికి అధ్యక్షత వహించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డితోపాటు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్ తదితరులతోపాటు, భారీ సంఖ్యలో విచ్చేసి పెద్ద ఎత్తున పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశానికి విచ్చేసిన మాజీ మంత్రి కాకాణికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ.. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారాలు, ప్రజలను వెక్కిరిస్తున్నాయని, సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు, సంపద సృష్టించే మార్గాన్ని తన చెవిలో చెప్పాలని ప్రజలను కోరడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, సూపర్ సిక్స్ హామీలతో పాటు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తానని ఎన్నికల సభలలో పదే.. పదే చంద్రబాబు ప్రకటించాడు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఓట్లు వేసిన ప్రజలకు సంక్షేమ పథకాల అమలు చేయాలంటే, తనకు భయమేస్తుందంటూ కహానీలు ప్రారంభించాడు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తే, చంద్రబాబు ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక, ప్రజలను నిట్ట నిలువునా మోసం చేశాడన్నారు. జగనన్న 2.0లో కార్యకర్తలపై మరింత దృష్టి పెడతానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని, కష్టకాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను భుజంపై వేసుకొని మోసినవారిని, ఎప్పటికీ మర్చిపోమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, సానుభూతిపరులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని ఎవ్వరినీ విడిచిపెట్టమని, తెలుగుదేశం పార్టీకి చెందిన వారితో అంటకాగుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బాధ పెడుతున్న అధికారులు, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. జగన్మోహన్ రెడ్డిని అనేక విధాలుగా విమర్శించడంతోపాటు, పదేపదే జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకురావడం దురదృష్టకరమని, చివరకు కుటుంబ సభ్యులను కూడా విడిచిపెట్టడం లేదు, వారిని కూడా అడ్డుపెట్టుకొని రాజకీయాలకు పాల్పడటం దారుణమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కూటమిపాలనలో ఎలాంటి కష్టం వచ్చినా, అన్ని విధాలా అండగా నిలుస్తామని, కూటమి ప్రభుత్వ పాలనలో అరాచకాలను అడ్డుకోవడంతో పాటు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అన్ని విధాలా రక్షణ కవచంగా నిలబడుతామని, ఆంధ్ర రాష్ట్రంలో ఏ రోజు ఎన్నికలు జరిగినా, తెలుగుదేశం పార్టీ కనుమరుగవడం ఖాయమన్నారు. ప్రజల ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుంది, జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు, కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, కూటమి ప్రభుత్వ కక్ష సాధింపులకు భయపడకుండా, పెద్ద ఎత్తున తరలివచ్చి, ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చేతులు జోడించి ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర

**పరిసరాలను శుభ్రం చేసిన డిఆర్‌వో, ఉద్యోగులు, సిబ్బంది**



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, ఏవో విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి డిఆర్‌వో, ఏవో, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ పరిసర ప్రాంతాలను ఉద్యోగులు, సిబ్బంది శుభ్రం చేశారు. కలెక్టర్ కార్యాలయంలోని పలు సెక్షన్లలో చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. ఒక ఉద్యమస్ఫూర్తితో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు, ఉద్యోగులందరూ పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజం కోసం తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని మదరాజు గూడూరు గ్రామంలో డీఆర్‌డీఏ పీడీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సులభంగా ఉంటుందని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడుతున్నారని, ఇది ఆరోగ్యా నికి, పర్యావరణానికి పెద్దప్రమాదంగా మారు తుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో రోడ్ల నిర్మాణంలో కూడా ప్రయో గత్మకంగా ప్లాస్టిక్ వినియోగించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 25లక్షలమంది ప్రజలం దరూ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనకు కృషిచేస్తేనే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నెల్లూరు లక్ష్యం నెరవేరుతుం దన్నారు. అన్నివార్డుల్లో 50నుంచి 100మంది ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కేవలం ప్రతినెల మూడో శనివారమే కాకుండా ప్రతిరోజూ కూడా పరిశుభ్రత పాటిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని క్రమక్రమంగా నిషేధిస్తే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నూరుశాతం విజయవంతం అవుతుందన్నారు. అనంతరం అక్కడ నుండి లక్ పత్ దీదీ అయిన మన్నూరు మల్లిక ఏర్పాటు చేసిన యూనిట్‌ని పరిచిలిం చారు. కార్యక్రమంలో ఏసీ, ఏపీఎం, సీసీ, వీఓఏ లు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధిగా సయ్యద్ అబ్దుల్ సలీం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధిగా నియమితులైన సయ్యద్ అబ్దుల్ సలీం చింతారెడ్డిపాళెం ఆనం నివాసం నందు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ నెల్లూరు మదన్ మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, లక్ష్మీనారాయణ, అలీమ్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి : జడ్పీ చైర్ పర్సన్, కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకుని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. శనివారం కస్తూర్బా కళాక్షేత్రంలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్లాస్టిక్ అనర్థాలపై వక్తలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని, ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ నిషేధానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు వారి పరిధిలోని అన్ని గృహాలను సందర్శించి ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం మన శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వంటగదిలోని పాత్రలు కూడా మట్టి, స్టీల్ పాత్రలని వినియోగించాలన్నారు. క్రమక్రమంగా ప్లాస్టిక్ అరికట్టేందుకు అందరూ తమ వంతు ప్రయత్నం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.నగర మేయర్ స్రవంతి మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేది మన జీవితంలో ఒక భాగమైంది అన్నారు. దీంతో పీల్చే గాలి, తినే తిండి కలుషితమై క్యాన్సర్, గుండె వ్యాధులు పలు రకాల ఆరోగ్య సమస్యలు రోజు రోజుకి ఎక్కువ అవుతున్నాయని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా పాతకాలం పద్ధతులను మళ్లీ అలవాటు చేసుకోవాలని సూచించారు. బజారుకు వెళ్లేటప్పుడు క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు తీసుకెళ్లాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ బదులు ఇత్తడి రాగి, స్టీలు పాత్రలు వాడాలని సూచించారు. మన ఇంటి నుంచే ప్లాస్టిక్ వాడకం నిషేధం ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో ప్రతిరోజు 330 టన్నుల చెత్త సేకరిస్తున్నామని, ఇందులో ఎక్కువగా ప్లాస్టిక్ ఉంటుందని చెప్పారు. ఈ ప్లాస్టిక్ భూమిలో కరగదని, దీన్ని కాల్చినప్పుడు వచ్చే గాలిని పీల్చితే క్యాన్సర్, గుండె వ్యాధులు వస్తాయని చెప్పారు. మన కంటికి కనిపించే ప్లాస్టిక్ కాకుండా పలుమార్గాల్లో పరోక్షంగా మన శరీరంలోకి మైక్రో ప్లాస్టిక్ కణాలు చేరి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయని చెప్పారు.

# వైభవంగా రంగనాథ స్వామి కళ్యాణం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానంలో శనివారం సాయంత్రం స్వామి అమ్మవార్ల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఉబయకర్తలుగా విద్యాసాగర్, గోపాలకృష్ణయ్య, బాలసుబ్రాహ్మణ్యం, నాగరాజారావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన సిబ్బంది ఇంకా ఆలయ అర్చకులు పాల్గొన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# 'పురమిత్ర' యాప్‌తో ఆన్‌లైన్ సేవలు సులభతరం

## అదనపు కమిషనర్ నందన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ రూపొందించిన పురమిత్ర యాప్ ద్వారా ఆన్‌లైన్ సేవలు సులభతరం అవుతాయని నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వైఓ నందన్ తెలిపారు. పురమిత్ర మొబైల్ యాప్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యాప్ పనితీరును వివరించారు. కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.సంపత్ కుమార్ పురమిత్ర ఫోన్ యాప్ ద్వారా ఆస్తి పన్ను చెల్లింపు, తాగునీటి కుళాయి పన్ను, ట్రేడ్ లైసెన్స్, శివరేజ్ టాక్స్, ప్రాపర్టీ మ్యూటేషన్ ఫీజు, లీజ్ అండ్ అగ్రిమెంట్స్ ఫీజ్, అడ్వర్టైజ్మెంట్ టాక్స్ లను సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యాప్ పనితీరును ఇతర సందేహాలను వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

## శిథిలావస్థకుచేరిన బ్రిడ్జిలపరిశీలన చైర్ పర్సన్ సుప్రజామురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో మౌళిక సదుపాయల కల్పనే ఆశయంగా పని చేస్తున్నట్టు చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ప్రకటించారు. బుచ్చిపట్టణంలోని 6, 7 వార్డులలో శిధిలావస్థకు చేరిన బ్రిడ్జిలను ఆమె కమీషనర్ డి. బాలకృష్ణతో కలిసి పరిశీలించారు. పట్టణ పరిధిలోని జగనన్న కాలనీలో తాగునీటి సమస్య గురించి తెలుసుకున్న చైర్ పర్సన్ కమీషనర్‌తో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా జగనన్న కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ యిచ్చారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి సహకారంతో బుచ్చి పట్టణంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. బుచ్చి పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేశారు. తానెప్పుడు ప్రజలకు అందుబాటులో వుంటానని స్థానికంగా ఏవైనా సమస్యలుంటే నగర పంచాయతి కార్యాలయానికి వచ్చి తెలియచేస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

### శ్రీవారికి పట్టు పట్టువస్త్రాలు సమర్పించిన

# సీఎం చంద్రబాబు దంపతులు

## కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి కళ్యాణ వేదిక వద్దకు చేరుకుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ప్రతినెల మూడో శనివారం 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మండలం, రేబాల గ్రామపంచాయతీ నందు జిల్లాపరిషత్ సీఈఓ అయిన ఎం.విద్యా రమా మేడం, ఎంపీడీఓ, ఎం.శ్రీహరి ఈవో (పీఆర్ అండ్ ఆర్‌డీ) ఎం.నారాయణరెడ్డి, సర్పంచ్, ఎంపీపీ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ సభ నందు పాల్గొని సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను, వర్మీ నాడ్ యాప్‌లో వదిలివున్న వానపాముల పక్రియను పరిశీలించి అక్కడ చుట్టూఅరటిపిలకను నాటడం జరిగింది.

## విశేష పూజలు, అభిషేకాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీపోతురాజు సమేత గంగమ్మతల్లి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా రెండోరోజైన శనివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిష్ట విగ్రహాలకు వేదపండితులు భక్తులచే విశేష హెూమాలు, అభిషేకాలతోపాటు రుద్రస్వాహాకర, ఆదిత్యాదినవగ్రహ వాస్తు, అవాహిత హెూమాలు, విగ్రహ స్పర్శనము, క్షీర, గంగాజల సుంగధ ద్రవ్యాల అభిషేకాలు, దాన్యాధి. పుష్పాధివాసమనలు చేపట్టారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక వాహనంలో ప్రతిష్ఠించి గ్రామపురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. భక్తులు అమ్మవారి వాహనం వెంట వారుకడవతో నీరుపోసి కాయాకర్పూరం అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బొందికాళ్ల బ్రదర్స్ భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చివరిరోజైన ఆదివారం జరిగే ప్రతిష్ట కార్యక్రమానికి అన్నిఏర్పాట్లు చేశామని, భక్తులు వేలాదిసంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ పాముల రమణయ్య కోరారు.

## రంగనాథునికి పట్టువస్త్రాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రంగనాయకులపేట శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలు సందర్భంగా శనివారం 7వ రోజు సాయంత్రం శ్రీ స్వామి వారి కల్యాణం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుండి అధికారులు వచ్చి శ్రీ స్వామి వారికి పట్టువస్త్రములు సమర్పించి, ప్రసాదాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంకు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసరు జే.శ్రీనివాస రావు, ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, దేవస్థాన సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూ డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు మార్చి5 నుంచి ప్రారంభమయ్యాయి. ఈ రోజు (మార్చి 15, 2025) జరిగిన పరీక్షల్లో ఆరవ సెమిస్టర్ పరీక్షకు 5 మంది విద్యార్థులు హాజరయ్యారు, గైహాజరు ఎవ్వరూ లేరు. మధ్యాహ్నం నిర్వహించిన నాలుగవ సెమిస్టర్ పరీక్షకు 258 మంది విద్యార్థుల్లో 224 మంది హాజరు కాగా, 34 మంది గైహాజరు అయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, అన్ని ఏర్పాట్లు సజావుగా కొనసాగుతున్నాయని పరీక్షల నిర్వాహణాధికారి డా. ఆర్.మధుమతి తెలిపారు.